**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 19 జూన్, 2023.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : రాష్ట్రంలోని మహిళల, ప్రజల రక్షణ కోసం పోలీసు పనితీరులో సమూల మార్పులు చేపట్టాలని, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరుతూ...**

**అయ్యా!**

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామంలో జరిగిన పదవ తరగతి చదువుతున్న అమర్నాథ్‌ను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ దుర్ఘటన రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. ఇటీవల కాలంలో ఆడపిల్లల మీద అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. సంఘ వ్యతిరేక శక్తులు మితిమీరిపోతున్నారు. ఆడపిల్లలకు రక్షణ లేని దుస్థితి ఏర్పడింది. దిశ యాప్, చట్టాల ప్రభావం ఏమీ కనిపించడం లేదు. గతంలో చిన్న పెద్ద పట్టణాలకు పరిమితమైన ఆకతాయిల అకృత్యాలు నేడు గ్రామాలకు కూడా విస్తరించింది. దీన్ని అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. అన్ని మహిళా సంఘాలతో ప్రముఖులతో సమావేశం జరిపి నిర్దిష్ట చర్యలకు పూనుకోవాలని, ఈ ఘటనలపై విచారించడానికి ఉన్నత స్థాయి విచారణ సంఘాన్ని నియమించాలని కోరుతున్నాను. అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు కొనసాగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా సత్వరం నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, మీరే చొరవ తీసుకుని ఈ చర్యలపై అజమాయిషీ చేయాలని కోరుతున్నాను.

నేడు ప్రతి గ్రామంలో సచివాలయాలు ఉన్నాయి. సచివాలయాల్లో ప్రత్యేకంగా పోలీసు విభాగం ఉంది. వీధి వీధికి వాలంటీర్లు ఉన్నారు. కొత్తగా చేర్చుకున్న సచివాలయ పోలీసులకు ఉద్యమాలను అణచివేయడానికి, ప్రజలపై పెత్తనం చేయడానికి శిక్షణ ఇస్తున్నారు తప్ప ప్రజలకు రక్షణగా ఉండేందుకు వారిని ప్రోత్సహించడం లేదు. ఈ వ్యవస్థ యొక్క పరిధి, దాని పని విధానం పూర్తిగా ప్రజా అనుకూలంగా మార్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. కనుక తక్షణం గ్రామ, వార్డు సచివాలయం పోలీసు విభాగం ఆ గ్రామం, వార్డులలోని విద్యార్థినులు, ఆడపిల్లల వివరాలు సేకరించి నిరంతరం వారి రక్షణను, భద్రతను పర్యవేక్షిస్తుండాలి. ఆకతాయిలపై నిఘాపెట్టాలి. ఆడపిల్లల రక్షణకు భరోసా కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పోలీసు విభాగం యొక్క పనిలో అత్యధిక భాగం రాజకీయ కార్యకలాపాలకు, ప్రతిపక్షాలపై నిఘాకు, ప్రజా ఉద్యమాల్ని అణిచివేయడానికి సరిపోతున్నది. ఇలా రాజకీయ స్వార్ధ సంకుచిత ప్రయోజనాలకు పోలీసులు వినియోగించడం సరికాదు. పోలీసు వ్యవస్థ పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. శాంతిభద్రతలు కాపాడాలి. ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇలాంటి ప్రజా పోలీసు వ్యవస్థ కోసం సంస్కరణలను చేపట్టాలని కోరుతున్నాను. సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో మార్గదర్శకాలను జారీ చేసింది. వాటిని అమల్లోకి తేవాలి. రాష్ట్ర క్యాబినెట్ చర్చించి అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం జరిపి ఆడపిల్లల భవిష్యత్తు, భద్రత, రక్షణ విషయంలో తగు చర్యల కోసం చర్చించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి